# అహోబలం చదువు

## యర్రమిల్లి ప్రభాకరరావు





అహోబలరావు ఆఫీసునుండి సాయంకాలం ఐదుగంటలకే వచ్చేసాడు. మొదటి ఆట సినిమాకు తీసుకెళ్ళి భార్య అరుంధతిని ఆశ్చర్యపరచాలని ఉబలాటంతో ఇంట్లోకి ప్రవేశించాడు.

స్కూటర్ గేటు ముందే పార్క్ చేసి తన ఎపార్ట్‌మెంట్‌లోకి వెళ్ళాడు. తలుపులు తెరిచేఉన్నాయి.

"అరూ" అని హుషారుగా పిలుస్తూ, ఈలవేస్తూ డ్రాయింగు రూమ్‌లోకి వచ్చేసాడు పరుగులాంటి నడకతో.

డ్రాయింగు రూములోకి ప్రవేశించగానే అహోబలరావు కొద్దిగా ఖంగుతిన్నాడు. 'అరూ' అశోకవనంలో సీత పోజులో సోఫాలో కూర్చుని ఉంది. బిల్డింగులో ఉన్న అన్ని ఫ్లాట్స్‌లో ఉన్న ఆడవాళ్ళందరూ అక్కడే ఉన్నారు. లక్ష్మిగారు "ఏం చేస్తాం వదినె గారూ! ఎవరి నుదుటున ఎంత వ్రాసి ఉందో అంతే దక్కుతుంది. మనం గింజుకుంటే ఏం ఫలితం ఉంటుంది?" అంటోంది ఓదార్పు స్వరంలో.

"అయినా ఇప్పుడు అనుకొని ఏం ప్రయోజనం? చిన్నప్పుడు ఆ వయస్సులో శ్రద్ధ చూపించివుంటే ఇప్పుడు ఈ సమస్య ఉండేది కాదు. ఇప్పుడు బాధపడితే ఏం ప్రయోజనం? మీరు బెంగపడకండి" - సుభద్రగారు ఇంకా ఏదో చెప్పబోతూ అహోబలరావుని చూసి "అడుగో! మాటలోనే అన్నగారు వచ్చేసారు" అంటూ గబుక్కున లేచింది. లక్ష్మి, సుభద్ర, కామేశ్వరి,



## అందరి మంచి కోరుకుంటాను

కరీనా నటించిన చిత్రాలేవీ హిట్ కాకుండా ఫట్‌మనడంతో తలపొగరు తగ్గించుకొని, మంచి తనంతో అవకాశాలు రాబట్టుకోవాలని ప్లాన్స్ వేస్తోంది. ఇంతకుముందు నిర్మాతల, దర్శకుల, సహ నటీనటుల గురించి నోటికి వచ్చినట్లు మాట్లాడే కరీనాలో చాలా మార్పు వచ్చింది. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటోంది. ఆ ఉద్దేశ్యంతోనే నేను అందరి మంచినీ కోరుకుంటాను అని స్టేట్‌మెంట్స్ పారేస్తోంది. *(అందరూ అంటే ఆ లిస్ట్‌లో బిపాసా, అమీషాలు ఉన్నారా? లేరా?)*

శకుంతల, వాళ్ళ వెనకనే 'పిల్ల కోతులు' ఒక అరడజనూ అందరూ బయటకు సర్దుకున్నారు కంగారుగా -

"మళ్ళీ వస్తాం! మీరేమీ దిగాలుపడకండి, ఏదో ఒక మార్గం దొరక్కపోతుందా!" అంటూ ధైర్యం చెబుతూ సుభద్రమ్మగారు అహోబలరావు వైపు 'చిన్నచూపు' విసిరి బయటపడింది. అహోబలరావు అంతమంది అమ్మలక్కలను చూసి ఆశ్చర్యపోయి ఆ తరువాత కొద్దిగా తేరుకున్నాడు. "ఏంటీ! వీళ్ళందరూ వచ్చి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు? ఏం జరిగింది?" అడిగాడు సోఫాలో కూర్చుంటూ.

అరుంధతి ఏం మాట్లాడకుండా విసవిసా వంటింట్లోకి వెళ్ళిపోయింది.

ఎప్పుడూ నవ్వుతూ ఉండే 'అరూ' ఆరోజు రుసరుసలాడుతూ ఉండడం అహోబలరావుకి పెద్ద సమస్య అయి కూర్చుంది. ఇందులో ఏదో తిరకాసు ఉంది. 'అరూ'ని మళ్ళీ మామూలు మనిషిని చెయ్యాలి అనుకొంటూ "రోజా పుచ్చకాయలా మిలమిలా మెరిసే నీ మొహం ఈరోజు కుంకుడుకాయలా ముడుచుకుపోయిందేం అరూ" అని అరుంధతి వెనకే నడిచాడు అహోబలం.

"అహోబలం! అమ్మాయినేం విసిగించకు. అసలే దాని మనసు ఉదయం నించి ఏం బాగోలేదు" అంది అహోబలరావు మాతృదేవి అంజనీదేవి.

"ఏమైంది చెప్మా?"

"ఏదో అవడం ఏంటి. చాలా అయింది. ఉదయం పది గంటలకు నేమ్ బోర్డులు చేసేవాడు వచ్చాడు. ఒక్కొక్క బోర్డుకి ఏభై రూపాయలిస్తే పేరు, డిగ్రీలు, చేసే ఉద్యోగం ప్లాస్టిక్ అక్షరాలలో కావలసిన రంగులో చేసి రెండు రోజులలో ఇస్తాడట... చవకగా వస్తోంది అనుకున్నాం. కానీ...'

"మరి ఇంకనేం. నాకు ఒకటి చేయిస్తే మన ఫ్లాట్ డోర్‌కి బిగించవచ్చుగా" అన్నాడు అహోబలం.

"ఆ చేయిస్తా. ఏవుంది బోర్డులో రాసేందుకు. ఉత్తి డిగ్రీ అంతేగా" అంది విసురుగా అరుంధతి.

అహోబలానికి ఏం అర్థం కాలేదు.

ఇంతలో ముద్దుల కూతురు స్వాతి అందుకొంది. "అదికాదు నాన్నగారూ! మన బిల్డింగులోని పది ఫ్లాట్‌లలో వాళ్ళూవాళ్ళ వాళ్ళ పేర్లు, చదువు, ఉద్యోగం రాసి ఇచ్చారు. నీది మేమూ ఇచ్చాం. అందరూ చూసి "ఏంటి అరుంధతిగారూ! మీ ఆయన వట్టి డిగ్రీ యేనా? పి.జీ కూడా చెయ్యలేదా?" అని ఒకటే ప్రశ్నల వర్షం. అమ్మకు చాలా అవమానమైపోయింది. అంకుల్స్ అందరూ పి.హెచ్.డీలు, డాక్టరేట్లు - నువ్వేమో ఉత్తి డిగ్రీయే - అది కూడా సెకండ్ క్లాసులో మాకందరికీ చాలా తలవంపులైపోయింది. అమ్మకు దుఃఖం ఆగడంలేదు. వాళ్ళందరి గొప్పలూ చూస్తూ ఉంటే..." అంది ఏకబిగిని.

## కిం కర్తవ్యం

అదృష్టం అనేది సినిమాల్లో కీలకపాత్ర పోషిస్తుంది. అందంగా ఉన్నవారందరూ పైకి ఎదగలేరనడానికి కిమ్‌శర్మ ఉదాహరణ. ఈ ముద్దుగుమ్మకు కిలోల కొలదీ అందం ఉంది. దాన్ని అందంగా ప్రదర్శించగలిగే ధైర్యం, చొరవ కూడా బాగానే ఉన్నాయి. అయినా అవకాశాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. బాలీవుడ్‌లో క్లిక్ కాకపోయే సరికి టాలీవుడ్‌లోకి వచ్చిపడింది. ఖడ్గం చిత్రంలో ఒక పాత్రను పోషిస్తోంది. అదృష్టం ఇక్కడ కూడా కలిసి రాకపోయినా కిమ్ బాధపడదు. ఎందుకంటే తమిళంలోకి దూకెయ్యడానికి కూడా ఈ భామ రెడీగా ఉంది.

మళ్ళీ "అసలు నువ్వు ఎందుకు చెయ్యలేదు నాన్నా" స్వాతి ప్రశ్నించింది.

"పోస్ట్ గ్రాడ్యుయేట్ అవుతే నాకు ఈ రోజు సన్మానం ఎలా దక్కుతుంది? అందరి నోళ్ళలోనూ డిగ్రీ పుచ్చుకున్న మన ఘనత నానాలి కదా!" అరుంధతి కన్నీరు తుడుచుకొంది చీర చెంగుతో.

అహోబలానికి మతిపోయింది.

ఇంతలో తల్లి అంజనీదేవి "బాగా చదువుకోరా అబ్బాయ్ అంటే విన్నావుకాదు. ఊర్లో ఉన్న చదువు చాల్లే అమ్మా! అంటూ మూడేళ్ళ డిగ్రీతోనే ఆపేశావు. ఇన్సూరెన్సు కంపెనీలో చేరావు. మీ నాన్న కూడా చిలక్కు చెప్పినట్లు చెప్పారు. నువ్వు వింటేగా, ఉద్యోగం రాకుండానే పెళ్ళి, పెళ్ళి అని కప్పలా ఎగిరి ఎగిరి గంతులేసావు. వివాహం విద్యానాశనం అంటే విన్నావా! చదువు కాస్తా అటకెక్కింది. ఇప్పుడు చూడు - మేం అందరం ఎంత సిగ్గుపడుతున్నామో! నీతోటి వాళ్ళందరూ పెద్ద



[illegible] నువ్వేమో ఉత్త డిగ్రీ'' [illegible]

"అమ్మా! నువ్వేంటే మధ్యలో. అసలే అరూకి ఎలా చెప్పి చెప్పాలో అని నేను ఆలోచిస్తుంటే'' అన్నాడు అహోబలం.

* * *

మరుసటిరోజు. అహోబలం ఆఫీసునుండి వచ్చేటప్పటికి ఎనిమిది గంటలైంది. భయం భయంగా అడుగుపెట్టాడు ఇంట్లోకి.

"అమ్మయ్యా! ఈరోజు ఏ ఉపద్రవం లేదు'' అని అనుకున్నాడు అహోబలం.

డ్రస్ మార్చుకొంటూ ఉంటే 'అరూ' కాఫీ కప్పుతో వచ్చింది.

"అమ్మయ్య. నిన్న చెలరేగిన అల్పపీడనం వాయుగుండంగా మారలేదు'' అనుకున్నాడు సోఫాలో కూర్చుని కాఫీ త్రాగుతూ.

అహోబలాన్ని ముక్కోణ బంధంలో బిగించినట్లుగా ఎదురుగా అరుంధతి, మరొకవైపు తల్లి, ఇంకొకవైపు కూతురు నిలబడ్డారు.

"ఏంటి. ఇప్పుడేమైంది?'' అడిగాడు అనుమానంతో

"నువ్వు చెప్పవే'' అరుంధతి స్వాతితో అంది.

స్వాతి "నాన్నా! నువ్వు ఎమ్.బి.ఏ. చదవాలి'' అంది కంఠం పెద్దది చేసి.

అహోబలం గొంతులో పొరబోయింది. కాఫీ గ్లాసు గబాలున టేబిల్ మీద పెట్టాడు.

"ఏంటీ? నేను ఎమ్.బి.ఏనా'' అన్నాడు గాబరాగా.

"అవునండి. స్వాతి ఎర్లీగా సెట్ పరీక్షకు వెళ్ళుతోంది. మీరు అదేంటి... అదే దూరవిద్య చెయ్యాలి. అప్పుడే నా తడాఖా తెలుస్తుంది కాలనీలో అందరికీ''-

అహోబలం వెర్రిముఖం వేసాడు - "నేనేంటీ, ఈ వయసులో చదువేంటి అంట''.

"నీకేం వయసు మించి పోయిందా? ఏభై ఐదేళ్ళు అంతేకదా! నువ్వేం మాట్లాడకు. నువ్వు 'సెట్' ఎలాగైనా లాగించెయ్యాలి, ఎమ్.బి.ఏ అనిపించుకోవాలి. అప్పుడే మనకు గౌరవం'' అంది అంజనీదేవి.

"అమ్మా! ఎమ్.బి.ఏ. సెట్ లాగించడం అంటే కొబ్బరి పచ్చడితోనూ, అల్లప్పచ్చడితోనూ 'సెట్' దోశలు లాగించడం ఏంటీ. చాలా కష్టం'' అన్నాడు అహోబలం.

"ఆరు నూరైనా, నూరు ఆరైనా మీరు చదివి తీరాలి. అప్లికేషను తెచ్చా. సర్టిఫికెట్లు, పాస్‌పోర్టు సైజు ఫోటోలు రెడీ చేసా. అమ్మాయితోపాటు మీరూ చదువుతున్నట్టు అందరికీ చెప్పేసాను. నా పరువు తియ్యకండి'' అంటూ స్వాతి వైపు చూసి-

**రాసిపెట్టివున్నప్పుడు...!**

రంగీలా గర్ల్ ఊర్మిళ ప్రియుడు రామ్‌గోపాల్ వర్మతో ప్రేమలో పీకల దాకా మునిగి కెరీర్‌ను నాశనం చేసుకొంది. ఇప్పుడు రామ్‌గోపాల్ వర్మ ఊర్మిళను వదిలేసి అంత్రా మాలీని ఆకాశానికెత్తేస్తున్నాడు. దీనితో ఊర్మిళ విరక్తి చెందింది. పెళ్ళెప్పుడు అంటే 'ఎప్పుడు రాసి పెట్టి ఉంటే అప్పుడు జరుగుతుందని' అంటోంది. ఆ టైమ్ ఎప్పుడొస్తుందో మనకు తెలీదా? రామ్‌గోపాల్ వర్మ, అంత్రామాలీని వదిలేసినప్పుడన్నమాట.



"స్వాతీ! మీ నాన్నగారికి పరీక్ష ఎలా వ్రాయాలో, అసలు ఎలా చదవాలో అన్నీ చెప్పు తల్లీ! నా పరువు కాపాడండి'' అంది అరుంధతి.

తండ్రికి రోజూ పరీక్ష వివరాలన్నీ స్వాతి చెబుతోంది. ఆబ్జెక్టివ్ మోడల్ అనీ, జి.కె., లెక్కలు, ఇంగ్లీషు, రీజనింగు పరీక్ష పేపర్లు ఉంటాయని - కాని చదువు, ప్రిపరేషన్ మందకొడిగా సాగుతోంది.

హాల్ టిక్కట్లు వచ్చేసాయి. 'సెట్' పరీక్షలు సరిగ్గా నెలరోజులు ఉన్నాయి. అరూ "మీ చదువు నత్త నడకలా ఉంది. సీరియస్‌గా చదవాలి. లేకపోతే సెట్‌లో తప్పుతారు. అసలే మీరు జి.కె.లో వీక్'' అంది.

"జి.కె. అంటే'' అంజనీదేవి ప్రశ్నించింది.

"లోకజ్ఞానం'' అంది అరూ-

"అహోబలానికి లోకజ్ఞానం బాగానే ఉంది అమ్మాయ్''

"ఆ.... బాగానే ఉంది. బుర్రలో పెద్ద బిలం. బిలం అంటే తెలుసుగా అత్తయ్యా - శూన్యం - అంటే సున్న'' అంది అరూ.

"అమ్మా! నాన్న మేథ్స్‌లో చాలా పూర్. ట్రిగ్నామెట్రీ అసలు రాదు. సైన్ తీటాలు, కాస్ తీటాలు కూడా తెలియవు ఎల్లాగో''.

అరుంధతి అహోబలరావుతో నిష్కర్షగా "చూడండి! మీరు ఎప్పుడు చదువుతారో ఎలా చదువుతారో నాకు అనవసరం. సెట్‌లో ర్యాంకు తెచ్చుకోవాలి. డిస్టెన్స్‌మోడ్‌లో ఎమ్.బి.ఏ. ఫైనాన్సు చెయ్యాలి. అందులోనూ చదువంతా వైజాగ్‌లోనే కదా. ఈ అవకాశం మీరు వదలకూడదు. ఇప్పుడేదో కేంపు ఉందన్నారు కదా! వెళ్ళి నాలుగు రోజులలో వచ్చేయండి. తరువాత ఇరవై రోజులు సెలవు తీసుకొనైనా చదవాలి'' అంది.

"అవున్రా అబ్బాయ్. నా కోరిక కూడా. అదేదో టీవీ సీరియల్‌లో చూపించాడు. శివాజీ తల్లి కోరిక తీర్చడానికి కోట గెలిచాడట. అటువంటిది నాకోసం నువ్వు 'సెట్' పరీక్ష పాసు కాలేవా?'' అంది అహోబలరావు మాతృదేవి.

అహోబలానికి నోటమ్మట మాట రావడంలేదు. "నేనెక్కడ, శివాజీ ఎక్కడ? నీకేమైనా మతిపోయిందా!''

"మీరేమైనా చెప్పండి. మేం వినం. ఇది ఫైనల్ డెసిషన్. లాక్ చేశేసాం'' అంది అరూ అమితాబ్ స్టైల్‌లో.

* * *

వారంరోజులు గడిచిపోయాయి. అహోబలం కేంప్ నుండి గోదావరిలో దిగి ఆటోలో ఇంటికి వచ్చాడు. ఉదయం ఏడు గంటలైంది.

గుమ్మానికి మామిడి తోరణాలు కట్టివున్నాయి. 'ఏమైనా పండగా'అనుకొంటున్నాడు అహోబలం మనసులోనే. ఇంతలోనే స్వాతి గట్టిగా అరిచింది. "అమ్మా! నాన్న వచ్చేశారు'' అని.

అరూ "వచ్చేసారా! అమ్మయ్య. నా బెంగ తీరింది'' అంటోంది.

ఇంతలో బెడ్‌రూంలోనుండి బావమరది కామేశం, చెల్లాయి పద్మ, వాళ్ళ పుత్రరత్నం చిన్న అహోబలం, డైనింగు హాలులోనుండి మరదలు సుజాత, వాళ్ళాయన రామ్మూర్తి, వాళ్ళ చిన్నారి సౌమ్య, అత్తగారు సరస్వతమ్మ గబగబా వచ్చారు.

బంధుజనుల ఈ ఆకస్మికదాడికి కారణం ఏంటి చెప్మా అనుకొంటూ ఉండగానే రామ్మూర్తి "కంగ్రాట్స్ అన్నగారూ - పి.జి. చేస్తున్నారట. అక్షరాభ్యాసం ఫంక్షన్‌కి రమ్మని ఫోన్ చేస్తే తణుకునుండి అందరం వచ్చేసాం టైము తక్కువైనా'' అన్నాడు.

ఇక తెల్లబోవడం అహోబలం వంతైంది. అయినా పైకి "చాలా సంతోషం మీరందరూ రావడం'' అంటూ 'అరూ' అని పిలుస్తూ బెడ్‌రూంలోకి వెళ్ళాడు.

"నేను తలమునకలా పనిలో ఉన్నాను. అంతా మీ అమ్మగారు చెబుతారు'' అరూ




"సూర్యుడు" "తూర్పునే" ఎందుకు ఉదయిస్తాడు?

"తూర్పుకు" కు తిరిగి "దణ్ణం" పెట్టుకునే వాళ్ళే ఎక్కువ గనుక!

* * *

నేటి పరిస్థితులను బట్టి, "ఇంటింటికో బల్బు పథకం" ఏవిధంగా మార్చవచ్చు?

"మండలానికో బల్బు"గా!

* * *

"ముష్టివాళ్ల సంఘం" "సినిమా" తీస్తే దాని "టైటిల్" ఎలా వుంటుంది?

"అడుక్కు తిందాం...రా"!

* * *

ఆంధ్రరాష్ట్రంలో "గులాబి రంగు రేషన్ కార్డు" దేనికి ఉపయోగ పడుతుంది?

"దిష్టి బొమ్మ"గా వ్రేలాడ దియ్యడానికి!

* * *

"బ్రతుకు భారం" అని ఎప్పుడనిపిస్తుంది?

అమ్మా-నాన్నా సినిమాకి "డబ్బులు" యివ్వనప్పుడు!

* * *

అప్పిచ్చే వాడి బ్రతుకు ఎలా వుంటుంది?

ముందు "మనం"అతడి "కాళ్లు" పట్టుకుంటే తర్వాత "అతను" మన "కాళ్లు" పట్టుకుంటాడు!

* * *

"వింత టైటిల్స్" పెట్టే సినీ దర్శకుడు తీసే కొత్త చిత్రానికి పెట్టే "టైటిల్" ఎలా వుంటుంది?

"దాని మొగుడే నా మొగుడు"!

* * *

"ఉదయం" లేవగానే వినబడే "సరిగమలు"?

"రేప్- చోరీ- మర్డర్ -స్కాం"!

* * *

"వారకాంత" అన్న పేరు ఎలా వచ్చింది?

"వార"గా నిలబడి "వోర"గా పిలుస్తుంది గనుక!

*

అరుపు.

అంజనీదేవి కాఫీగ్లాసు అందిస్తూ "అహోబలం, చిన్నపుడు నీకు అక్షరాభ్యాసం చెయ్యలేదురా. అందుకే చదువు మధ్యలో డిగ్రీలో ఆగిపోయిందని బ్రహ్మగారు చెప్పారు. అక్షరాభాస్యం ఎప్పుడైనా చేసుకోవచ్చుట. అందుకని మంచి రోజని ఈరోజు ఫిక్స్ చేసాం. నా మాట కాదనకూడదు. తల్లిని చెబుతున్నా. నీతోబాటు చిన్న అహోబలానికి కూడా" అంది అంజనీదేవి.

మొత్తం మీద అహోబలం పట్టుబట్టలు కట్టుకొని తిలకం బొట్టు పెట్టుకొని పీట మీద కూర్చున్నాడు. ప్రక్కనే చిన్న అహోబలం తోడు బ్రహ్మగారు "సరస్వతీ నమస్తుభ్యం", వరదే కామరూపిణి, విద్యారంభం కరిష్యామి" అంటూ పెద్దగా చదువుతున్నాడు. ఫ్లాట్స్‌లో ఉన్న వాళ్ళందరూ వచ్చేసారు. సౌమ్య అహోబలం చేతిలో కూడా పలక, బలపం పెట్టింది. మామ్మ ఇప్పుడైనా బాగా చదువుకోవాలి అంటూ - అందరూ పక పకా నవ్వారు.

ఏ అడ్డు లేకుండా ఎమ్.బి.ఏ పూర్తి చెయ్యాలని అందరూ అహోబలాన్ని విష్ చేసారు. సాయంకాలం బంధువులందరూ వెళ్ళిపోయారు కానుకలు పుచ్చుకొని.

* * *

రోజులు గడుస్తున్నాయి. ప్రతిరోజు రాత్రి చదువుకోడం "నిద్రవస్తే చన్నీళ్ళతో మొహం కడుక్కోండి. ఫ్లాస్కులో 'టీ' పోసాను త్రాగండి" అని అరుంధతి హెచ్చరికలు డిక్టేటర్ లెవెల్లో.

మధ్య మధ్యలో "అన్నయ్యగారూ చదువు ఎలా జరుగుతోంది" అని లక్ష్మిగారు, ఏ రేంక్ వస్తుందో అని కామేశ్వరిగారు పరామర్శలు. ఆఫీసులో ఫ్రెండ్స్ "అహోబలం - నీకు స్టేటు ర్యాంకు రావాలయ్యా! మాకు గ్రాండ్ హోటల్లో పార్టీ ఇవ్వాలి" హెచ్చరికలు పట్టు వదలని విక్రమార్కుడిలా చదవండి అని అరుంధతి పోరు.

మొత్తం మీద పరీక్షరోజు వచ్చేసింది. తొమ్మిది గంటలకు అహోబలం, స్వాతి స్కూటర్ మీద బయలుదేరుతుంటే అరుంధతి "ఆగండి, మీ కంగారూ మీరూను, మీకు హారతి ఇచ్చి, తిలకం పెట్టి పంపించాలని కాలనీలో అందరూ చెప్పారు" అంది హారతి పళ్ళెంతో ముందుకు వచ్చి.

హారతి ఇచ్చి తిలకం బొట్టు పెట్టి కొత్త బాల్ పాయింటు పెన్ను చేతిలో పెట్టి "దీనితో పరీక్ష వ్రాయండి. జయం కలుగుతుంది." అంది వీరనారి ఖడ్గతిక్కన భార్య పోజులో. అరుంధతి మిత్రురాలు, శ్రేయోభిలాషి అయిన సుభద్రమ్మ "అన్నగారికి ఇంక ఢోకా లేదు. అరుంధతి అక్షరాభ్యాసం చేయించింది, వీర తిలకం పెట్టింది. ఎమ్.బి.ఎ. ఖాయం. నేమ్ ప్లేటులో ఎమ్.బి.ఏ వ్రాయించొచ్చు" అంది ముసి ముసి నవ్వులతో. అందరూ కూడా ఘల్లుమని నవ్వారు. కాలనీ అంతా నవ్వుల పువ్వులే. తనకు ఏ- రాంకు వస్తుందో ఊహించుకొంటూ, స్కూటర్ స్టార్ట్ చేసాడు పాపం అహోబలరావు.